

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

July - September, 2021 | For private circulation only | Volume - 1 Issue -11





# కుల వివక్షత, అంటరానితనం, అసమానతల నిర్మూలనకై ప్రభుత్వం కృషి చేయాలి.

**-ప్రొఫెసర్ కె. వై. రత్నం**

> రోజురోజుకి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమంతా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నప్పటికీ దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న కుల వివక్షత, అంటరానితనం, అసమానతలు మాత్రం ఏరకంగానూ మారడం లేదు. ఇటువంటి పరిస్థితులలో మార్పుకై ప్రభుత్వం తన విధానాలు, కార్యక్రమాలు, పథకాలు రూపకల్పన చేయాలని సెంటర్ ఫర్ అంబేడ్కర్ స్టడీస్ ఛైర్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.వై. రత్నం సూచించారు.

**25 సెప్టెంబర్, 2021 న విజయవాడ ఆంధ్ర లయోల కళాశాల సెమినార్ హాల్‌లో "ఆంధ్రప్రదేశ్ లో దళిత, గిరిజనుల సాధికారత - సవాళ్ళు - పరిష్కారాలు" అనే అంశంపై లయోలా కళాశాల సామాజిక శాస్త్ర విభాగం సహకారంతో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.**

అభివృద్ధికి నోచుకోని అట్టడుగు వర్గాల జీవితాల్లో మార్పుకై కృషిచేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అమూల్యమైనవని అన్నారు. బలహీన వర్గాల సాధికారత, పేదరిక నిర్మూలన అనేవి విధి విధానాల రూపకల్పనలో, నిర్ణయాధికారంలో ఆయా వర్గాల వారి భాగస్వామ్యంతోనే సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. దళిత గిరిజనుల జీవన భద్రతకై సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిరక్షణకై ప్రభుత్వం, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని సూచించారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ప్రధానమైనది అసమాతనల నిర్మూలన. అంటే జాతి, కులం, మతం, వర్గం, ఆర్థిక స్థితిగతులు, పుట్టిన ప్రాంతాన్నిబట్టి, లింగం మొదలైన అన్నింటిలో అసమానతలు లేకుండా చేయడం... తద్వారా సాధికారత, అంటే ఒక సమాజం సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా మెరుగైన స్థితికి చేరుకోవడం. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోగల్గినప్పుడు సాధికారత సాధించామని చెప్పవచ్చు.

అభివృద్ధి, సాధికారత సాధించే క్రమంలో అనేక మార్పులు, విప్లవాలు వచ్చినప్పటికీ నేటికీ మనుగడలో ఉన్న కుల వివక్షత దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి ఆటంకంగా మిగిలిపోయిందని వివరించారు. దళిత గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.



**డి.బి.ఎఫ్. వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్** మాట్లాడుతూ కుల సమాజాన్ని నిర్మూలించే పౌర సమాజాన్ని సృష్టించినప్పుడే దళిత, గిరిజనుల సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. హక్కుల పరిరక్షణ, ఆర్థిక మరియు రాజకీయ చైతన్యం నేటి సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న ప్రధాన అడ్డంకులని ఆయన అభిప్రాయపడ్డారు. దళిత గిరిజనుల అభివృద్ధికై అంటూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిందే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకునేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

వేళ్ళూనుకుపోయిన కుల సమాజాన్ని నిర్మూలించే పౌర సమాజాన్ని సృష్టించగలిగినప్పుడే దళిత, గిరిజనుల సాధికారత సాధ్యమవుతుందని, కాబట్టి దళిత గిరిజనులు రాజకీయ చైతన్యం పెంపొందించుకుని, వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందుండాలని ఆయన సూచించారు. హక్కుల ద్వారానే అభివృద్ధి సాధించగలమని, ప్రతి ఒక్కరూ తమ హక్కులను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.





జూమ్‌కాల్ ద్వారా సదస్సును ఉద్దేశించి మాట్లాడిన **ఛేంజ్ అలయెన్స్ సి.ఇ.ఒ. బొలిమెర ఆనందకుమార్** మాట్లాడుతూ సమాజ అభివృద్ధికై పౌర సంఘాలు స్వీయ ప్రేరణ మరియు నిబద్ధతతో కృషి చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిటీ అభివృద్ధిలో పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమైనప్పటికీ ప్రజలు, సమాజం నుంచి ఈ పౌర సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు దక్కుతున్న మద్దతు చాలా తక్కువగా ఉండడం బాధకరమన్నారు.

సాధికారత అంటే అట్టడుగు వర్గాలుగా పిలవబడే కమ్యూనిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి సాధించేలా తయారు చేయడమేనని వివరించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



జూమ్‌కాల్ ద్వారా సదస్సులో పాల్గొన్న సెర్ప్ సి.ఇ.ఒ. **మహ్మద్ ఇంతియాజ్**, ఐ.ఎ.ఎస్., మాట్లాడుతూ దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలవైపు కృషిచేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అభినందనీయమని అన్నారు. దళిత గిరిజనుల సామాజిక ఆర్థికాభివృద్ధికై తనవంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు.

**ఆల్ ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మణిసింగ్** మాట్లాడుతూ దళిత గిరిజనుల భద్రత, అభివృద్ధికై అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ వాటి అమలులోని లోపాల కారణంగా దళితుల హక్కులు నేటికీ నిర్వీర్యమౌతూనే ఉన్నాయి. సబ్‌ప్లాన్ పేరుతో నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని దళితుల అభివృద్ధికై వినియోగించడంలో విఫలమౌతూనే ఉన్నారు. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో మార్పుకై దళితులు ప్రశ్నించేతత్వం అలవరచుకొని ప్రభుత్వం అందిస్తున్న హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.









**డి.బి.ఆర్.సి. ప్రచురించిన మార్పు కథల సంకలనం "వేకువగీతం" పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం**

డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అజీమ్‌ప్రేమ్‌జీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రసన్న, అలర్ట్ సంస్థ సి.ఇ.ఒ. వై.ఎల్. జయరాజ్, స్వార్డ్ అధ్యక్షురాలు డా॥ కె.శారదాదేవి, ఎ.పి.శాట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా॥ సి.హెచ్. నాగరాజు, డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి.హెచ్.శామ్యూల్ అనిల్‌కుమార్, ఆంధ్ర లయోలా కాలేజి వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ రాయప్ప, ఫాదర్ బాల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల నుండి వివిధ సంఘాల నాయకులు ఆయా జిల్లాల దళిత బడ్జెట్‌వాచ్ కమిటీ సభ్యులు తదితరులు 100 మంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు సబ్‌ప్లాన్ నిధులు వినియోగించాలి.

**- దళిత గిరిజన బడ్జెట్‌వాచ్**

**రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న అసమానతలను తొలగించేందుకు వినియోగించాలని వివిధ జిల్లాలలో దళిత గిరిజన ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశాల ద్వారా ప్రభుత్వానికి సూచించడం జరిగింది.**

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో **"సుస్థిర అభివృద్ధి సాధనలో బడ్జెట్‌పాత్ర మరియు ఆయా జిల్లాల్లో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రత్యేకమైన సవాళ్ళు-కార్యాచరణ"** అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రధానవక్తగా పాల్గొన్న దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన దళిత గిరిజన మహిళలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు సబ్‌ప్లాన్ నిధుల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులలో ఖర్చుచేసిన మొత్తం తక్కువగానూ, అత్యాచార బాధితుల సహాయ కార్యక్రమాల కోసం కేటాయించిన నిధులకంటే ఖర్చుచేసిన మొత్తం ఎక్కువగా ఉండడం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల దయనీయ పరిస్థితికి అద్దం పడుతుందన్నారు.

**ఇటువంటి పరిస్థితుల్లో మార్పుకై ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అమలుచేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్ళేందుకు దళిత గిరిజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు మరియు రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా మార్చేందుకు అవసరమైన నిధులను రాబోయే బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు.** ★




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎమ్.చిన్నప్ప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత స్త్రీశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ హేమలత, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, దళిత నాయకులు రాజారావు, రామకోటేశ్వరరావు, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కృష్ణా జిల్లా కన్వీనర్ పి. రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోషల్ డెమోక్రాటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్‌రాజు, కె.వి.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి ఎ. మాల్యాద్రి, కె.వి.పి.ఎస్. జిల్లా కార్యదర్శి నటరాజ్, వివిధ సంఘాల ప్రతినిధులు నందకుమారి, మేరి ప్రేమలత, సరిత, ఎమ్.ఆర్.పి.ఎస్. సభ్యులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ ఎస్. జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. మణిసింగ్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్. అజయ్‌బాబు, ఎన్. లక్ష్మి, ఎస్. సల్మా, మోహన్‌చంద్ర, రజనికుమార్, డి.బి.ఆర్.సి.ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్‌కెనడి, డి.బి.ఆర్.సి. సిటీ కోఆర్డినేటర్ బలే సురేష్, గోశాల ఝాన్సీ మరియు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రకాశం జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, పౌరసమాజం నాయకులు గుమ్మల్ల నరసింహారావు, డి.వై.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు బాబు, డి.బి.ఆర్.సి. సిటీ కోఆర్డినేటర్ ఆదినారాయణ శర్మ, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంద్రాజ్‌పల్లి ఆంజనేయులు మరియు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలకు నాయకత్వ లక్షణాలపై జిల్లాస్థాయి శిక్షణ శిబిరాలు




## రక్షణ చట్టాలు, హక్కులు, ప్రభుత్వ పథకాలపై మహిళలకు సమగ్ర అవగాహన అవసరం

**– కె. అనూరాధ**

**రక్షణ చట్టాలు, హక్కులు, ప్రభుత్వ పథకాలపై మహిళలకు సమిష్ఠి అవగాహన అవసరమని ప్రకాశం జిల్లా దర్శి మండలం దర్శి పట్టణ సూపర్‌వైజర్ కె. అనూరాధ అన్నారు.**

సెప్టెంబర్ 24, ప్రకాశం జిల్లా దర్శి లోని ఎ.పి.టి.ఎఫ్. హాల్ నందు నిర్వహించిన **"మహిళలకు నాయకత్వ లక్షణాలపై జిల్లా స్ధాయి శిక్షణ శిబిరం"** లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడంలో మహిళలు వెనుకబడడం బాధాకరమని అన్నారు. సమిష్ఠి అవగాహన మరియు ప్రశ్నించే తత్వం ద్వారానే మహిళలు తమ హక్కుల్ని కాపాడుకోగలరని తెలియజేశారు. స్త్రీలు గ్రామ స్ధాయిలో అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో మార్పు తీసుకువచ్చేందుకు బలమైన మహిళా నాయకత్వం అవసరమని సూచించారు. మహిళలంటే వంటింటికే పరిమితం అన్న భావనను విడిచిపెట్టి నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

స్థానిక సచివాలయ మహిళా పోలీసు జి. రమ్యప్రియ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు ఎంతో అమానవీయమని అన్నారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి మహిళా తనని తాను శక్తివంతమైన నాయకురాలిగా గుర్తించి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకై ఏర్పాటుచేసిన దిశ యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలో డెమో ద్వారా వివరించడం జరిగింది. అంతేకాక కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ దిశయాప్ డౌన్‌లోడ్ చేయించడం జరిగింది.

**డి.బి.ఆర్.సి. ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఛైర్మన్ జి. రాజేశ్వరరావు, ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ ఎమ్. ఆదినారాయణ, డి.బి.ఆర్.సి. కమ్యూనిటీ మొబిలైజర్ జి. నాగమణి, మరియు జిల్లాలోని 40 మంది మహిళా నాయకురాళ్ళు హాజరైనారు.** ★




## ప్రతి మహిళా ఒక గొప్ప నాయకురాలు

**– వెంకటేశ్వర్లు, కృష్ణా జిల్లా డి.ఆర్.డి.ఎ., డి.పి.ఎమ్.**

**ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి అందుతున్న గౌరవం, గుర్తింపు నామమాత్రంగానే ఉందన్నారు కృష్ణాజిల్లా డి.ఆర్.డి.ఎ., డి.పి.ఎమ్. వెంకటేశ్వర్లు.** సెప్టెంబర్ 14, 2021న విజయవాడ ప్రెస్‌క్లబ్ నందు నిర్వహించిన **"మహిళలకు నాయకత్వ లక్షణాలపై జిల్లా స్ధాయి శిక్షణ శిబిరం"** లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎంతో క్లిష్ట పరిస్థితుల్ని సైతం ధైర్యంగా పోరాడి విజయం సాధించిన ప్రతి మహిళా ఒక గొప్ప నాయకురాలేనని ఆయన అభివర్ణించారు. మహిళలంటే ఇతరులపై ఆధారపడేవారు అనే భావనను విడిచి స్వయంగా తమ సమస్యల్ని తామే పరిష్కరించుకోగల స్ధాయికి ఎదగాలని ఆయన సూచించారు.

కేర్&షేర్ సంస్థ ప్రతినిధి అర్జున్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో అభివృద్ధిని సాధించేందుకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా నేటి సమాజంలో గౌరవం, గుర్తింపు పొందేందుకు చదువు ఎంతో ముఖ్యమని కాబట్టి ఆడపిల్లల చదువుని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా దిశా యాప్ అడ్మినిస్ట్రేటర్ దివ్యస్రవంతి మాట్లాడుతూ దిశా యాప్ మహిళల రక్షణకు ఏవిధంగా తోడ్పడుతుందో వివరించి, పాల్గొన్న సభ్యులచేత దిశా యాప్ డౌన్‌లోడ్ చేయించడం జరిగింది. **డి.బి.ఆర్.సి. కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ పి. రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్‌కెనడి, రీసెర్చ్ అసోసియేట్ హిమబిందు, కోఆపరేటివ్ సూపర్‌వైజర్ వై.సి.ఎన్. మూర్తి మరియు 60 మంది మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.** ★



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# మహిళల అభివృద్ధికి ఆర్థిక పురోగతి ఎంతో ముఖ్యం

**– కృపావేణి,** వెలుగు అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్, సత్తెనపల్లి




**ప్రస్తుత సమాజంలో మహిళలకు తగిన గౌరవం, గుర్తింపు దక్కాలంటే చదువు, నైపుణ్యంతోపాటు ఆర్థిక పురోగతి ఎంతో ముఖ్యమని సత్తెనపల్లి వెలుగు (ఎస్.హెచ్.జి.) అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ కృపావేణి అన్నారు.**

సెప్టెంబర్ 23, 2021న గుంటూరు జిల్లా సత్తెనపల్లి లోని సుందరయ్య విజ్ఞాన భవన్ నందు నిర్వహించిన **"మహిళలకు నాయకత్వ లక్షణాలపై జిల్లాస్థాయి శిక్షణ శిబిరం"** లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి సాధించేందుకు, స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవరచుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధికై ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని కుటుంబ, సమాజ అభివృద్ధికై కృషిచేసే నాయకులుగా ఎదగాలని సూచించారు.

డి.బి.ఆర్.సి. ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్‌కెనడి మాట్లాడుతూ మంచి నాయకురాళ్ళకు ఉండవలసిన లక్షణాలను గూర్చి వివరించారు. సమాజ అభివృద్ధిలో నాయకురాలి పాత్రను వివరించి గ్రూప్ డైనమిక్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది.

డి.బి.ఆర్.సి. కమ్యూనికేషన్ & డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ బి.రమణమూర్తి మాట్లాడుతూ ఆడపిల్ల చదువు కుటుంబ, సమాజ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని కావున ప్రతి ఒక్కరూ ఆడపిల్లల చదువుని ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా మహిళా నాయకత్వం యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతిఒక్క స్త్రీ ఒక చక్కని నాయకురాలిగా ఎదగాలని సూచించారు. **డి.బి.ఆర్.సి. గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప, కమ్యూనిటీ మొబిలైజర్ ఎమ్. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 43 మంది మహిళా నాయకులు పాల్గొన్నారు.** ✶



# మహిళలు పోరాట స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**– నిహారిక,** ఎస్సై, దిశ పోలీస్ స్టేషన్, ఏలూరు

**ప్రభుత్వం మహిళలు, బాలికల భద్రతకై ఏర్పాటుచేసి అమలు చేస్తున్న రక్షణ చట్టాల్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు దిశా పోలీస్ స్టేషన్ ఎస్సై నిహారిక సూచించారు.**

సెప్టెంబర్ 16, 2021న ఏలూరులోని సిఐటియు హాలు నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన **"మహిళలకు నాయకత్వ లక్షణాలపై జిల్లాస్థాయి శిక్షణా శిబిరం"** లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు, అణచివేత రోజురోజుకి పెరిగిపోతున్న క్రమంలో మహిళలకు సమస్యలపై ధైర్యంగా పోరాడగలిగే నాయకత్వ లక్షణాలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రతి మహిళా ఒక గొప్ప నాయకురాలేనని ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదిరించి నిలబడగల శక్తి సామర్థ్యాలు మహిళలకు ఉన్నాయని ఆమె అన్నారు. మహిళలు తమ సామర్థ్యాలను గుర్తించి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోగలిగితే సమ సమాజాన్ని నిర్మించగలరని అన్నారు.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డి.సి.పి.ఒ. సూర్యచక్రవేణి మాట్లాడుతూ సమస్యలను గుర్తించడం నాయకురాలికి ఉండవలసిన ముఖ్య లక్షణమని ప్రతిఒక్కరూ కుటుంబం మరియు చుట్టుపక్కలవారి సమస్యలను గుర్తించడం అలవర్చుకోవాలని అన్నారు. సమస్య వచ్చిన తరువాత పరిష్కారం కోసం వెతకకుండా అసలు సమస్య రాకుండా ఉండే మార్గాల వైపు ఆలోచించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.బి.ఆర్.సి. ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్‌కెనడి, ఎమ్.ఐ.ఎస్. కోఆర్డినేటర్ వెంకటరమణ పాల్గొన్న సభ్యులకు నాయకత్వ లక్షణాలు మరియు మహిళా నాయకత్వం యొక్క ఆవశ్యకతపై శిక్షణ అందించారు.

**డి.బి.ఆర్.సి. పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ గోశాల ఝాన్సీరాణి, ఏలూరు సిటీ కోఆర్డినేటర్ బలే సురేష్ మరియు 40 మంది మహిళా నాయకులు పాల్గొన్నారు.** ✶

భవనాన్ని గట్టి పునాది నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# మహిళా రక్షణ చట్టాలు మరియు దిశా యాప్ పై అవగాహనా సదస్సులు

**రాజ్యాంగం బాలికలు, మహిళలకు కుల, మత, జాతి, లింగ వివక్షత లేకుండా ప్రాథమిక హక్కులు, రక్షణ చట్టాలను అందిస్తున్నప్పటికీ నేటికీ బాలికలు, మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలలో మార్పు రావడం లేదు. పైగా రోజురోజుకి మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న దాడులు, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు వర్ణనాతీతం. నేటి సమాజంలో బాలికలు, మహిళలకు భద్రత అనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.**

ఇటువంటి పరిస్థితుల్లో బాలికలు, మహిళలకు కావల్సింది జాలి, సానుభూతి కాదు. వారికి అవసరమైనది ఆత్మస్థైర్యం, పోరాడే తత్వం, పరిస్థితులను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు మరియు సమస్యలు తలెత్తకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలు. వీటిని అట్టడుగు వర్గాల్లోని బాలికలు, మహిళలకు అందించేందుకు అవగాహనా సదస్సులకు శ్రీకారం చుట్టింది డి.బి.ఆర్.సి. ఈ అవగాహనా కార్యక్రమాలలో భాగంగా మహిళా రక్షణ చట్టాలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన "దిశా" యాప్‌పై అవగాహన కల్పించడం జరిగింది. *



ఒంగోలులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థినులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్న దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి. ధనుంజయుడు, ఒంగోలు నగర మేయర్ జి. సుజాత, హాస్టల్ వార్డెన్లు స్వప్నలత, సరితాదేవి మరియు హాస్టల్ విద్యార్థినులు



సత్తెనపల్లిలో నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్న ఎమ్.ఇ.ఒ. శ్రీనివాసరావు, టౌన్ ఎస్సై రఘుపతిరావు, ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ స్వర్ణకుమారి, ఐద్వా మహిళా నాయకురాలు గద్దె ఉమాశ్రీ తదితరులు



నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలో నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్న
స్థానిక సచివాలయ సెక్రటరీ వి.రాణి, మహిళా పోలీసు ఎస్. సుస్మిత, ఎ.ఎన్.ఎమ్. కారుణ్య మరియు విద్యార్థినులు

## సదస్సులలో పాల్గొన్న బాలికలు, మహిళలకు క్రింది రక్షణ చట్టాలను గూర్చి వివరించడం జరిగింది.

- బాల్య వివాహా నిషేధ చట్టం, 2006
- గృహ హింస చట్టం, 2005
- వరకట్న నిషేధ చట్టం, 1961
- పని ప్రదేశంలో మహిళలపై వేధింపుల నివారణ / నిషేధం మరియు పరిష్కార చట్టం, 2013
- మహిళల అసభ్య ప్రాతినిధ్య నిషేధ చట్టం, 1986
- ది ఈక్వల్ రెమ్యూనరేషన్ యాక్ట్, 1996
- మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, 1961
- లింగ నిర్ధారణ (రద్దు) చట్టం, 1991
- ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం, 2020

### దిశ యాప్ ప్రత్యేకతలు

మహిళలు, బాలికల రక్షణ కోసం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపదలో ఉన్న మహిళలు తక్షణ పోలీస్ సహాయం పొందేలా ప్రత్యేకంగా దిశ యాప్‌ను తీసుకువచ్చింది.

- దిశ మొబైల్ యాప్‌ను ఒకసారి డౌన్‌లోడ్ చేసుకుంటే తర్వాత ఇంటర్నెట్ ఉన్నా లేకున్నా పనిచేయడం దీని ప్రత్యేకత.
- మొబైల్ యాప్‌ను ఓపెన్ చేసి ఎస్.ఒ.ఎస్. బటన్‌ను నొక్కితే ఆ ఫోన్ లొకేషన్ వివరాలు అన్నీ పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూంకి వెళతాయి. మొబైల్ ఎక్కడ ఉంది మరియు 10 సెకండ్ల నిడివి గల వీడియో కంట్రోల్ రూంకి చేరతాయి.
- ట్రాక్ మై మొబైల్ అనే ఆప్షన్ ఇందులో ప్రత్యేకమైనది. మహిళలు ఆటో, బస్, క్యాబ్‌లలో ప్రయాణాలు చేస్తున్నప్పుడు "ట్రాక్ మై ట్రావెల్" ఆప్షన్‌లో బయల్దేఇరిన ప్రదేశం, ఎక్కడికి వెళ్తున్నారో నమోదు చేయాలి. వెంటనే వారు వెళ్తున్న మార్గాన్ని కంట్రోల్ రూం నుండి గమనిస్తారు. నమోదు చేసిన మార్గంలో కాకుండా ఆటో / క్యాబ్ వెళ్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూంతోపాటు లోకల్ పోలీస్ స్టేషన్‌ను అప్రమత్తం చేస్తూ మెసేజ్‌లు వెళతాయి.
- ఆపదలో ఉన్నవారు యాప్‌లోని ఎస్.ఒ.ఎస్. బటన్ నొక్కగానే సమాచారం వెంటనే పోలీస్ స్టేషన్, అక్కడికి దగ్గర్లోని పోలీస్ వాహనాలకు కంట్రోల్ రూం నుండి ఆటోమేటిక్‌గా ఫోన్‌కాల్ వెళుతుంది.
- వీటితోపాటు "హ్యాండ్ షేక్" అప్షన్‌ను ఎంచుకున్నట్లయితే ఆపద సమయంలో యాప్ ఓపెన్ చేసి ఎస్.ఒ.ఎస్. బటన్ నొక్కే సమయం లేనప్పుడు చేతితో ఫోన్‌ను ఊపినట్లయితే పోలీసులకు సమాచారం వెళుతుంది.

**గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలలో నిర్వహించిన ఈ అవగాహనా సదస్సులలో పాల్గొన్న బాలికలు, మహిళలందరిచేత దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడం జరిగింది. ఈ సదస్సులలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, స్థానిక మహిళలు, బాలికలు సుమారు 1000 మంది పాల్గొన్నారు.** ★

# మహిళా వేస్ట్‌పిక్కర్లకు ఆరోగ్య పరిరక్షణకై అవగాహనా కార్యక్రమములు


తాడేపల్లి, గుంటూరు జిల్లా

***ఆరోగ్యం మహాభాగ్యం అన్నారు పెద్దలు. అయితే ప్రస్తుత కాలంలో పరిశుభ్రత ఆరోగ్యానికి పర్యాయపదంగా మారింది. ప్రస్తుతం ఎదుర్కొంటున్న కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆరోగ్యం కాపాడుకునేందుకు పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అత్యవసరం అయిపోయింది.***


ఇప్పటం, గుంటూరు జిల్లా

ఆరోగ్యంపై సరైన అవగాహనలేక అనారోగ్యానికి గురవుతున్న మహిళల సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్ని గమనించిన డి.బి.ఆర్.సి. మహిళలకు ఆరోగ్యం మరియు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు పూనుకుని ముఖ్యంగా వేస్ట్ పిక్కర్లలో అవగాహనాలేమి ఎక్కువ కనుక వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించింది.

వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలో మహిళలు ఇంటి పనితోపాటు చెత్త ఏరుకునేందుకు కూడా వెళ్ళాల్సిఉంటుంది. కాబట్టి ప్రతి మహిళా వేస్ట్ పిక్కర్ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని వివరించడం జరిగింది. సమయానికి సరైన పోషకాహారం, నిద్రకు తగినంత సమయం


విజయవాడ


ఏలూరు

కేటాయించాలని సూచించడం జరిగింది. పరిశుభ్రత ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కనుక పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దానితోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలియజేయడం జరిగింది.

ఇంటివద్ద ప్రసవాలు సురక్షితం కాదు కనుక మహిళా వేస్ట్ పిక్కర్లు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని (గుడ్లు, పాలు, పప్పుదాన్యాలు మొ॥) వినియోగించుకోవాలని వివరించడం జరిగింది. గర్భిణులు వైద్యుల పర్యవేక్షణలో సమయానుసారంగా పరీక్షలు చేయించుకుని టీకాలు వేయించుకోవాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, స్థానిక వాలంటీర్లు పాల్గొని అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళా వేస్ట్ పిక్కర్లకు శానిటరీ నాప్‌కిన్లను పంపిణీ చేయడం జరిగింది.

**ఈ అవగాహనా కార్యక్రమాలలో గుంటూరు, విజయవాడ, ఏలూరులోని 250 మంది మహిళా వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.** *



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్




శిక్షణలో పాల్గొన్న వేస్ట్ పిక్కర్స్ కమ్యూనిటీ లీడర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న డి.బి.ఆర్.సి. కార్యదర్శి అల్లడి దేవకుమార్

# నైపుణ్యాభివృద్ధిపై వేస్ట్ పిక్కర్లకు శిక్షణా కార్యక్రమం

**వేస్ట్‌పిక్కర్లు సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అభివృద్ధి వైపు పయనించేందుకు అవసరమైన సమాచారం, జ్ఞానాన్ని అందించి వారిని ఆత్మస్థైర్యంతో నింపేందుకు డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్ల కమ్యూనిటీ లీడర్లకు ఆగష్టు 19, 20 తేదీలలో విజయవాడలోని సోషల్ సర్వీస్ సెంటర్ నందు 2 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వేస్ట్ పిక్కర్లు తమకున్న రాజ్యాంగ హక్కులు మరియు ప్రభుత్వ సేవలను వినియోగించుకునేలా వారిని చైతన్యవంతులను చేయడం ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.**

ఈ శిక్షణలో పాల్గొన్న వేస్ట్ పిక్కర్ల కమ్యూనిటీ లీడర్లకు ప్రతి ఒక్కరికీ అవసరమయ్యే గుర్తింపు కార్డులైన ఆధార్, రేషన్ కార్డు, కుల, నివాస ధృవీకరణ పత్రం మొదలైన వాటిని ఎక్కడ, ఏవిధంగా అప్లయి చేసుకోవాలి? ఎలా పొందాలి? వంటి విషయాలను చక్కగా వివరించడం జరిగింది.

గ్రామ/వార్డు సచివాలయాల పనితీరు ఏవిధంగా ఉంటుంది, ఏ సమస్యలకు సచివాలయ అధికారులను కలవాలనేది వివరించడం జరిగింది. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలు, గర్భిణీ మరియు బాలింతలకు అందుబాటులో ఉన్న సేవలను గూర్చి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ సేవలను వినియోగించుకునేలా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. అంతేకాక ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రత్యామ్నాయ జీవనోపాధులు తమ అభివృద్ధికి ఏవిధంగా తోడ్పడతాయో వివరించడం జరిగింది. అలాగే బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించి పిల్లలను చదువుకునేలా ప్రోత్సహించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవడం అలవాటుగా మార్చుకోవాలని సూచించడం జరిగింది.

**ఈ రెండు రోజుల కార్యక్రమంలోని శిక్షణ అంశాలన్నింటిపై క్షేత్రస్థాయిలో వేస్ట్ పిక్కర్ల సమస్యలను గమనిస్తున్న డి.బి.ఆర్.సి. సిబ్బంది ఆటలు ఆడించడం, కథలు, రోల్‌ప్లే ద్వారా శిక్షణ అందించడం జరిగింది. ఈ శిక్షణలో డి.బి.ఆర్.సి. ప్రాజక్టు కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ జాన్‌కెన్నడి, ఎమ్.ఐ.ఎస్.కో-ఆర్డినేటర్ వెంకటరమణ, రీసెర్చ్ అసోసియేట్ హిమబిందు, సిటీ కో-ఆర్డినేటర్లు రవితేజ, మంజుల, ఝాన్సీ, సురేష్, రమేష్, మూర్తి మరియు 40 మంది కమ్యూనిటీ లీడర్లు పాల్గొన్నారు.** ★



# వేస్ట్ పిక్కర్ల రేషన్ కార్డు సమస్యల పరిష్కారాల సాధనలో డి.బి.ఆర్.సి.



వేస్ట్ పిక్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ **కె. మోహన్ కుమార్**కు వినతిపత్రం సమర్పిస్తున్న జిల్లా కోఆర్డినేటర్- పి. రమాదేవి, సిటి కో-ఆర్డినేటర్-వై.సి.ఎన్. మూర్తి తదితరులు

- **వేస్ట్ పిక్కర్ల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణతో డి.బి.ఆర్.సి. అడ్వకసీ**
- **ప్రభుత్వ పథకాలు పొందడంలో అడ్డంకులు తొలగి ప్రధాన జీవన స్రవంతిలోకి వేస్ట్ పిక్కర్లు**

కృష్ణాజిల్లా, విజయవాడ కృష్ణలంకలోని మురికివాడలో దాదాపు 50 కుటుంబాలవారు వేస్ట్ పిక్కింగ్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పూట గడుపుకునేందుకు పొట్టకూటికోసం చెత్తఏరుకునేందుకు పరుగులు తీయడంతప్ప వేరే ఆలోచన లేకుండా రోజులు గడిపేస్తున్నారు ఈ వేస్ట్ పిక్కర్లంతా. సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాల అమలు సులభతరం అయినప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడంలో ఈ ప్రాంతంలోని వేస్ట్ పిక్కర్లు నేటికీ వెనుకబడే ఉన్నారు. గత కొన్ని సం॥లుగా వీరంతా కృష్ణలంకలోని మురికివాడలో తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నప్పటికీ వీరు ప్రభుత్వ గుర్తింపులో లేకపోవడం మరియు స్థానిక సచివాలయాలలో ఈ వేస్ట్ పిక్కర్ల కుటుంబాల వివరాలు మ్యాపింగ్‌లో లేకపోవడం వీరిని అభివృద్ధికి దూరం చేస్తూ ఉన్నాయి.

వీరి పరిస్థితిని గమనించిన డి.బి.ఆర్.సి. వీరి సమస్యలను తెలుసుకునేందుకు ఏరియా మీటింగ్‌లను నిర్వహించింది. ఈ మీటింగ్‌లలో వీరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్, రేషన్, క్యాస్ట్ సర్టిఫికెట్ మొదలైనవి లేకపోవడం వలన వీరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోలేకపోతున్నారని గమనించిన డి.బి.ఆర్.సి. వీరందరికీ ఆధార్ కార్డుల కొరకు అప్లయిచేసి ఆధార్ కార్డులు వచ్చేలా కృషి చేసింది. అయితే సంక్షేమ పథకాలను పొందేందుకు రేషన్ కార్డు ప్రామాణికంగా ఉండడం మరియు ఈ వేస్ట్ పిక్కర్లెవరికీ రేషన్ కార్డులు లేకపోవడంతో వీరి సమస్యను గూర్చి డి.బి.ఆర్.సి. కార్యకర్త వై.సి.ఎన్. మూర్తి స్థానిక మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది.

వినతిపత్రం అందజేసిన 20 రోజులకు సైతం అధికారులు స్పందించకపోవడంతో డి.బి.ఆర్.సి. కార్యకర్త మరలా ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్ళగా రేషన్ కార్డుల సమస్యల కొరకు ఎ.ఎస్.ఒ. ఆఫీసుకు వెళ్ళమని అధికారులు సూచించారు. ఎ.ఎస్.ఒ. ఆఫీసుకు వెళ్ళగా గుర్తింపు కార్డులకు సంబంధించిన పనులన్నీ స్థానిక సచివాలయాలలోనే పరిష్కరిస్తారని చెప్పడంతో వెంటనే కృష్ణలంక ప్రాంతంలోని స్థానికంగా ఉన్న మూడు సచివాలయాలను సంప్రదించగా స్థానిక అధికారులు ప్రతిఒక్కరూ ఈ వేస్ట్ పిక్కర్లు మా పరిధిలోకి రారు అనే సమాధానం ఇవ్వడంతో డి.బి.ఆర్.సి. కార్యకర్త ఈ వేస్ట్ పిక్కర్ల రేషన్ కార్డుల సమస్యను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మోహన్‌కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. వినతిపత్రం అందుకున్న వెంటనే జాయింట్ కలెక్టర్ స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కరించవలసినదిగా స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల అనంతరం రెవెన్యూ అధికారులు స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫీల్డ్ సర్వేకు వచ్చి వాస్తవాలను పరిశీలించారు. వినతిపత్రంలో డి.బి.ఆర్.సి. తెలియజేసిన విధంగా కృష్ణలంకలోని వేస్ట్ పిక్కర్లెవరికీ రేషన్ కార్డులు లేవని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే సి.సి. గారు ఈ ప్రాంతంలోని వేస్ట్ పిక్కర్లంతా స్థానిక సచివాలయాలకి లింక్ అయ్యారా లేదా అనేది జి.ఎస్.డబ్ల్యు.ఎస్. లింక్‌లో వేస్ట్ పిక్కర్ల ఆధార్ నెంబర్లతో చెక్ చేయమని చెప్పగా, వెంటనే డి.బి.ఆర్.సి. కార్యకర్త కృష్ణలంకలో 50 వేస్ట్ పిక్కర్ల కుటుంబాల వివరాలను జి.ఎస్.డబ్ల్యు.ఎస్. లింక్‌లో చెక్ చేయగా వారంతా స్థానికంగా ఉన్న 106, 112 సచివాలయాల పరిధిలోకి వస్తున్నట్లు చూపించడంతో వెంటనే ఆయా సచివాలయాల అడ్మిన్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయడంతో ఆయా సచివాలయాల వాలంటీర్లు వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతానికి వచ్చి సచివాలయాలలో నమోదుకాని కుటుంబాల వివరాలను నమోదు చేసుకుని రేషన్ కార్డుల కొరకు అప్లయి చేయడం జరిగింది.

**డి.బి.ఆర్.సి. కార్యకర్త నిరంతర అడ్వకసీ ఫలితంగా ఇప్పటికే వీరిలో 15 కుటుంబాల వారికి రేషన్ కార్డులు వచ్చాయి. మిగిలిన వారివి ప్రాసెసింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ అధికారులకన్నా ఎక్కువ చొరవ చూపిస్తూ తమ సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి.కి ఎప్పటికీ కృతజ్ఞులుగా ఉంటామని వేస్ట్ పిక్కర్లు తెలియజేశారు.** ★



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్




# వేస్ట్ పిక్కర్ల సహకార సంఘం విధివిధానాలపై పాలకవర్గ సభ్యులకు శిక్షణ

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్ల పరస్పర సహకార సహాయక పొదుపు మరియు పరపతి సంఘం యొక్క పాలకవర్గ సభ్యులకు సహకార సంఘం విధివిధానాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించేందుకు 2021 సెప్టెంబర్ 16, 17 తేదీలలో గుంటూరు అరండల్‌పేటలోని హోటల్ వి-రాయల్ పార్క్ నందు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.**

**గుంటూరు వేస్ట్ పిక్కర్స్ సహకార సంఘం సి.ఇ.ఒ. సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎటువంటి గౌరవం, గుర్తింపు లేకుండా అసంఘటితంగా మిగిలిపోతున్న వేస్ట్ పిక్కర్లను ఒక సంఘంగా చేర్చి సభ్యులకు పరస్పర సహాయం మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆర్థిక సేవలను అందించడం ద్వారా వేస్ట్ పిక్కర్లు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిని సాధించేలా కృషి చేయడమే వేస్ట్ పిక్కర్ల సహకార సంఘం యొక్క ఉద్దేశ్యమని అన్నారు. ఇందులో భాగంగా ప్రత్యామ్నాయ జీవనోపాధుల వైపు ఆసక్తి కలిగిన సభ్యులకు తక్కువ వడ్డీకే చిన్న చిన్న రుణాలు అందించడం ద్వారా వారికి సామాజిక, ఆర్థిక భద్రతను అందిస్తున్నట్లు వివరించారు.**

జూమ్‌కాల్ ద్వారా శిక్షణలో పాల్గొన్న "BIRD" సొసైటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సహకార సంఘం యొక్క పనితీరు సక్రమంగా ఉన్నట్లయితే సంఘం యొక్క ఏర్పాటులోని ఉద్దేశ్యం నెరవేరుతుంది, కాబట్టి పాలకవర్గ సభ్యులు సంఘం పనితీరుని జాగ్రత్తగా పరిశీలిస్తూ, సభ్యులకు హాని కల్గకుండా లబ్ది చేకూర్చే విధంగా విధి విధానాలను రూపకల్పన చేసుకోవాలని సూచించారు. సహకార సంఘం లోని సభ్యులందరూ నెలవారీ పొదుపులు చేసుకుంటూ, లోన్లు తీసుకున్న సభ్యులు సమయానికి తిరిగి చెల్లిస్తూ సక్రమముగా నిర్వహించుకుంటే 3 సం॥ లు తర్వాత ప్రభుత్వం నుండి లేదా వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రుణం పొందే అవకాశముందని వివరించారు. అదేవిధంగా సంఘంలోని సభ్యులు గ్రూపులుగా ఏర్పడినట్లయితే సహకార సంఘం ద్వారా వేస్ట్ పిక్కర్లే స్క్రాప్ డీలర్లుగా మారి స్క్రాప్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. మరియు సంఘం లోని సభ్యులు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడి జీవనోపాధుల మెరుగుదలకై సబ్సిడీ లోన్లు పొందవచ్చని తెలియజేశారు. సహకార సంఘం తరపున ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ని ఏర్పాటుచేసి తద్వారా వచ్చిన ఆదాయాన్ని సంఘంలోని సభ్యుల అభివృద్ధికై ఉపయోగించవచ్చని వివరించారు.

**రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో గుంటూరు, విజయవాడ వేస్ట్ పిక్కర్స్ కోఆపరేటివ్ సొసైటి సూపర్‌వైజర్లు బి. రమేష్, వై.సి.ఎన్. మూర్తి, సిటి కోఆర్డినేటర్లు వి. రవితేజ, జి. ఝాన్సీరాణి మరియు వేస్ట్ పిక్కర్ల సహకార సంఘాలకు చెందిన పాలకవర్గ సభ్యులు 32 మంది పాల్గొన్నారు.** *

# కోవిడ్ పై పోరులో డి.బి.ఆర్.సి. కృషికి ప్రభుత్వ గుర్తింపు

కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనే కార్యక్రమంలో భాగంగా కోవిడ్ మొదటి, రెండవ దశలలో దాదాపు 20 వేల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా నిత్యావసరాలు, మాస్కులు, శానిటైజర్లు అందించడం మరియు కోవిడ్ నివారణా చర్యలు, వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పిస్తూ సామాజిక స్పృహను ప్రోదిచేసింది డి.బి.ఆర్.సి. మరియు జిల్లా స్థాయి జీవో-ఎన్జీవో సమన్వయ కమిటీలో భాగంగా గుంటూరు జిల్లా లీడ్ ఎన్జీవోగా ఎంపికయ్యింది. కోవిడ్-19 సమయంలో అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా 75వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకుని గుంటూరు, ప్రకాశం జిల్లాలలో డి.బి.ఆర్.సి.కి జిల్లా అధికారులు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.



గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి **చెరుకువాడ శ్రీరంగనాధరాజు,** జిల్లా కలెక్టర్ **వివేక్ యాదవ్** ఐ.ఎ.ఎస్., నుండి ప్రశంసాపత్రం అందుకుంటున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్



ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి **పినికె విశ్వరూప్,** జిల్లా కలెక్టర్ **ప్రవీణ్‌కుమార్,** ఐ.ఎ.ఎస్., నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డి.బి.ఆర్.సి. ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు



గుంటూరు జిల్లా జె.సి. **దినేష్‌కుమార్,** ఐ.ఎ.ఎస్., జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి **ఎమ్.మధుసూధనరావు** నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ప్రకృతి వైపరీత్యాల్లో ప్రజలకు అండగా డి.బి.ఆర్.సి.



రోడ్లమీద చెత్త కాగితాలు, వాడిపారేసిన వస్తువులు ఏరుకుంటూ వాటిని అమ్మగా వచ్చే చాలీచాలని ఆదాయంతో రోజులు వెళ్ళదీసే వేస్ట్ పిక్కర్ల పరిస్థితి కోవిడ్ కారణంగా మరింత దయనీయంగా తయారయ్యింది. కరోనా కారణంగా జీవనోపాధి కోల్పోయి, చేరదీసేవారు లేక ఇబ్బందిపడుతున్న వేస్ట్ పిక్కర్లకు డి.బి.ఆర్.సి. అండగా నిలిచింది. ది జార్జ్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, న్యూఢిల్లీ వారి సహకారంతో కృష్ణాజిల్లా గుడివాడలో వేస్ట్‌పిక్కింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 300 మంది వేస్ట్‌పిక్కర్ల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.



గుంటూరు జిల్లా సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలం, గోళ్ళపాడు గ్రామంలో పొలాల్లో ఎలుకలు పట్టగా వచ్చిన ఆదాయంపై జీవనం సాగిస్తున్న 37 యానాది కుటుంబాలవారు ఉన్నారు. వీరంతా గ్రామంలోని చెరవు ప్రక్కన ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక నివాసాలైన గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరు ఉంటున్న ప్రాంతం పల్లంగా ఉండడం వలన ఆగష్టు 2021లో అధిక వర్షాల సమయంలో ఇళ్ళు మునిగిపోవడంతో ఎంతో ఇబ్బందిపడ్డారు. వారి పరిస్థితిని గమనించిన డి.బి.ఆర్.సి. ప్రతినిధి మేడే వెంకటరమణ ఈ సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వీరు తాత్కాలికంగా ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది. అదేవిధంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో వీరందరికీ నిత్యావసరాలు పంపిణీ చేయడం జరిగింది.



ఏలూరు కంద్రిక గూడెంలోని 54 కుటుంబాలకు మాస్కులు, శానిటైజర్లు అందజేస్తున్న డి.బి.ఆర్.సి. ప్రతినిధి గోసాల ఝాన్సీరాణి.



స్థానిక దాతల సహకారంతో ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లిలో ఎస్టీ యానాది కుటుంబాలకు నిత్యావసరాలను అందిస్తున్న డి.బి.ఆర్.సి. గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప.

# కోవిడ్ కష్టకాలంలో డి.బి.ఆర్.సి. సేవలు ప్రశంసనీయం

– లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ



**కోవిడ్ కష్టకాలంలో అట్టడుగు వర్గాలకు డి.బి.ఆర్.సి. అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అభివర్ణించారు. ఆగస్టు 11, 2021 గుంటూరు అమరావతి రోడ్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు తోపుడు బండ్లు, మూడు చక్రాల బండ్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 30 మంది వేస్ట్ పిక్కర్లకు ఉచితంగా తోపుడు బండ్లను అందించడం జరిగింది.**

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సమాజంలో ఎటువంటి గుర్తింపుకూ నోచుకోని వేస్ట్ పిక్కర్లను చిరు వ్యాపారులుగా మార్చాలనే డి.బి.ఆర్.సి. కృషి ఇతరులకు ఆదర్శం కావాలని అన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. లాంటి స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ నగరంలో నివసిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

చెత్త నుండి సంపద సృష్టిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వేస్ట్ పిక్కర్లకు చేయూతనిచ్చే కార్యక్రమంలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై శిక్షణ అందిస్తున్నట్లు డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎస్.కె. సాజిదా, జి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ లాల్‌పురం రాము, కార్పోరేటర్లు బోడపాటి ఉషారాణి, పాపతోటి అంబేద్కర్, న్యాయవాది బోడపాటి కిషోర్, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు, వేస్ట్‌పిక్కర్లు పాల్గొన్నారు. *




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు తోపుడు బండ్లు, మూడు చక్రాల బండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ **లేళ్ళ అప్పిరెడ్డి**



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్






సెప్టెంబర్ 23, 2021న డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు జీవనోపాధి మెరుగుదలకై ఉచితంగా మూడు చక్రాల బండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

## తోపుడు బండ్లతో చిరు వ్యాపారాలు ప్రారంభించిన వేస్ట్ పిక్కర్లు



పెదాల రమణ, తెనాలి- బడ్డీకొట్టు



కట్టా కరుణ, తెనాలి - పూల వ్యాపారం



నంబూరు విజయ, రెడ్డిపాలెం గుంటూరు - కూరగాయల వ్యాపారం



సాల్మన్ రాజు, గుంటూరు కూరగాయల వ్యాపారం



కోట్ల కుమారి, గుంటూరు చీరల వ్యాపారం

# ప్రత్యామ్నాయ జీవనోపాధులు



**దాసరి సువార్త, 35 సం॥లు.** విజయవాడ పరిసర ప్రాంతాలలో చిత్త కాగితాలు ఏరుకుంటూ వాటిని అమ్మగా వచ్చిన ఆదాయంపై జీవనం సాగిస్తోంది. డి.బి.ఆర్.సి. సహకారంతో నాలుగు చక్రాల బల్లబండి పొంది ప్రస్తుతం ఇంటి వద్దనే టిఫిన్ (అల్పాహారం) అమ్ముతూ వచ్చిన ఆదాయంతో పిల్లల్ని చదివించుకుంటూ జీవిస్తుంది.

**మేకల సతీష్, 23 సం॥లు.** 8వ తరగతి వరకూ చదువుకున్నాడు. ఆ తర్వాత తల్లిదండ్రుల బాటలోనే వేస్ట్ పిక్కింగ్‌ను జీవనాధారంగా మార్చుకున్నాడు. అయితే అనేక అవగాహనా కార్యక్రమాల అనంతరం మూడు చక్రాల బల్ల రిక్షా తీసుకుని స్క్రాప్ షాప్‌ల వద్ద సరుకు, ఇటుకలు బాడుగకు వెళ్తూ గౌరవప్రదంగా జీవనం మొదలుపెట్టాడు.





**మిండాల మరియమ్మ, 40 సం॥లు.** విజయవాడ, పాతపాడు డంపింగ్ యార్డులో వ్యర్థాలు సేకరించి అమ్మే వేస్ట్ పిక్కర్. ఆమె భర్త డ్రైనేజి పూడికలు తీసే పనికి వెళ్తుంటాడు. అనారోగ్య పరిస్థితుల కారణంగా పనికి వెళ్ళలేక ఇబ్బంది పడుతున్న మరియమ్మకు డి.బి.ఆర్.సి. నాలుగు చక్రాల బండి అందించడంతో ప్రస్తుతం బయటకు వెళ్ళకుండా ఇంటివద్దనే ఎండుచేపలు అమ్ముకుంటూ ప్రత్యామ్నాయ వృత్తిని ఎంచుకుని జీవనం పొందుతుంది.

**దాసరి కక్కమ్మ, 55 సం॥లు.** భర్త చనిపోయాడు. ఈమెకు 7గురు పిల్లలు. వారిలో ఆరుగురికి పెళ్ళిఅయింది. చిన్నకూతురు, కక్కమ్మ ఇద్దరూ చిత్త కాగితాల్ని ఏరుకుంటూ జీవనం సాగించేవారు. భర్తతో విడిపోవడంతో ఒక కూతురు కక్కమ్మతోనే ఉంటుంది. మొత్తం ముగ్గురూ ఒకే రేషన్ కార్డులో ఉండడం మరియు కరెంటు బిల్లు ఎక్కువగా వస్తుండడంతో వీరికి ప్రభుత్వం నుండి పెన్షను కూడా అందడం లేదు. వయసు ఎక్కువగా ఉండడం వల్ల పనికి కూడా వెళ్ళలేక ఇబ్బంది పడుతున్న కక్కమ్మకు డి.బి.ఆర్.సి. అందచేసిన నాలుగు చక్రాల బండి ఎంతగానో ఉపయోగపడింది. ప్రస్తుతం అమె తన నివాస ప్రాంతానికి దగ్గర్లోనే బల్లబండిపై ఎండుచేపలు అమ్ముకుంటూ క్రొత్త జీవనం ప్రారంభించింది.





**గ్రంధసిరి జ్యోతి, 30 సం॥లు.** విజయవాడ ఆర్.ఆర్. పేటలో నివాసం ఉంటున్నారు. వేస్ట్ పిక్కింగ్ ఈమె వృత్తి. రోజు ఉదయం 4 గం॥లకు బయల్దేరి చెత్త కాగితాలు, ఇతర పనికిరాని వస్తువులను ఏరుకుంటూ మధ్యాహ్నానికి దాదాపు 15 నుండి 30 కిలోల సురుకును భుజాన వేసుకుని మోసుకుంటూ రావల్సి వచ్చేది. ఒకవేళ మోయలేకపోతే వచ్చే రోజువారీ సంపాదనలో 50 రూ.లు ఆటోకే ఖర్చుచేయాల్సి వచ్చేది. ఇలాంటి పరిస్థితుల్లో డి.బి.ఆర్.సి. సహకారంతో పొందిన మూడు చక్రాల బండితో ఏరుకున్న సరుకుని భుజాలపై మోసేపని లేకుండా బండి మీద పెట్టుకుని స్క్రాప్‌షాప్ వరకు తీసుకువెళుతోంది. ఫలితంగా ఇప్పుడు ఆమె తక్కువ శ్రమతో ఎక్కువ దూరం వెళ్తూ తన రోజువారీ ఆదాయాన్ని మెరుగుపర్చుకుంది.



నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల కొరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థ, డి.బి.ఆర్.సి.ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచారోద్యమం


తాడేపల్లి, గుంటూరు జిల్లా

**వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి "విద్య" సరైన సాధనమని తెలియజేస్తూ వారిని చైతన్యపరచి భవిష్యత్ తరాలు చెత్త ఏరుకుంటూ వేస్ట్ పిక్కర్లుగా మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో గురుకుల పాఠశాల విద్యపై ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.**

**అనేకమార్లు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించి వేస్ట్ పిక్కర్ల పిల్లలను స్థానిక పాఠశాలల్లో చేర్పించినప్పటికీ బడి నుండి ఇంటికి వచ్చిన తర్వాత, సెలవు దినాలలో పిల్లలు తల్లిదండ్రులతో పాటు చెత్త ఏరుకునేందుకు వెళుతున్నారు. దీనివల్ల పిల్లలకు చదువు మీద ఆసక్తి తగ్గడమే కాక చెత్త ఏరుకునేందుకు వెళ్ళే క్రమంలో చెడు అలవాట్లకు బానిసఅయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.**

వేస్ట్ పిక్కర్ల జీవితాలు మారాలంటే వీరికి సమాజంలో సరైన గుర్తింపు పొందాలంటే నాణ్యమైన విద్య మరియు సరైన నైపుణ్యాల ద్వారా మాత్రమే సాధ్యమని వీరికి సంక్షేమ పాఠశాలలపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది డి.బి.ఆర్.సి. వెంటనే వేస్ట్ పిక్కర్ల స్థితిగతుల్ని, వారి పిల్లల చదువును గూర్చి వాస్తవ పరిస్థితులను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సెక్రటరీ శ్రీకాంత్‌ప్రభాకర్‌ని కలిసి వివరించడం జరిగింది. డి.బి.ఆర్.సి. అడ్వకసీకి స్పందించిన సెక్రటరీ వేస్ట్ పిక్కర్లకు చదువు యొక్క ప్రాముఖ్యత వివరించేందుకు డి.బి.ఆర్.సి. నిర్వహించిన ప్రచారోద్యమంలో తమ సంస్థ ప్రతినిధుల్ని పంపడం జరిగింది.

వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతాలలో నిర్వహించిన ఈ విద్యా చైతన్య ప్రచారోద్యమంలో భవిష్యత్ తరాలు అభివృద్ధిని సాధించేందుకు సమాజంలో గౌరవం, గుర్తింపు అందుకునేందుకు చదువు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించడం జరిగింది. దీనితో పాటు ప్రభుత్వ గురుకుల పాఠశాలల ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం


ఆర్.ఆర్. పేట, విజయవాడ


వై.ఎస్సార్. కాలనీ, ఏలూరు

కల్పిస్తున్న సదుపాయాల్ని తెలియజేసి పిల్లలు చెత్త ఏరుకునేవైపు మరలకుండా చదువు మీదనే ధ్యాస ఉంచేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించాలని ప్రోత్సహించడం జరిగింది. ఇంకా ఎక్కువమంది వేస్ట్ పిక్కర్ల పిల్లలను చక్కని విద్యావంతులుగా చూడాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ పాఠశాలలపై అవగాహన కల్పిస్తుంది డి.బి.ఆర్.సి.

**గుంటూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో నిర్వహించిన ఈ విద్యా చైతన్య ప్రచారోద్యమంలో 15 ప్రాంతాలోని 486 మంది వేస్ట్ పిక్కర్లు, పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తక్షణమే 11 మంది పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించడం జరిగింది.** ★



# రైతు ఉత్పత్తిదారుల సంఘాల నిర్వహణ పై శిక్షణ & అవగాహనా కార్యక్రమాలు




రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటుపై గుంటూరులో నిర్వహించిన శిక్షణా శిబిరంలో పాల్గొన్న డి.బి.ఆర్.సి. ప్రతినిధులు

భారతదేశం వ్యవసాయాధారిత దేశం. అందులోనూ చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు మరియు వ్యవసాయ కూలీల సంఖ్య గణనీయం. నేలతల్లిని నమ్ముకుని సేద్యం చేసి పంటలు పండించడమే దళిత గిరిజనుల జీవనం మరియు జీవితం. ఈ క్రమంలో విషయ పరిజ్ఞానం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహనలో వెనుకబడిపోయారు రైతులు, రైతు కూలీలు. భూమి ఉన్న రైతులతో పోలిస్తే భూమి లేని నిరుపేద కౌలుదార్లు, రైతు కూలీల పరిస్థితి నానాటికీ దిగజారిపోతుంది. నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, పండించేందుకు అవసరమైన పనిముట్లు సమకూరకపోవడం, ఆరుగాలం కష్టించి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడం ఒకఎత్తైతే ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోవడం రైతులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలు. ఇటువంటి రైతు సమస్యలకు పరిష్కారం చూపేందుకు భారత ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వ మరియు సహకారశాఖ కంపెనీల చట్టం, 1956 ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.




ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం మన దేశంలోని చిన్న, సన్నకారు రైతుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెటింగ్‌లో సహకరించడం, నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు పంపిణీ చేయడం, పనిముట్లను అందించడం, రుణాలు మంజూరుచేయడం, ఉత్పత్తుల్ని శీతల గిడ్డంగులలో భద్రపరచుకునే సౌలభ్యం కల్పించడం, విత్తనశుద్ధి మరియు ఎక్స్‌పోర్ట్ మొదలగు వాటిలో రైతులకు సహకారం అందించడం. డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో దళిత గిరిజన రైతులు, కౌలుదార్లు మరియు రైతు కూలీలకు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహనా కార్యక్రమాలలో రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, విధివిధానాలు, పనితీరు, సభ్యులుగా చేరేందుకు ఎవరు అర్హులు, ఈ సంఘాల ద్వారా ప్రభుత్వం అందించే సేవలు మొదలగువాటిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో స్థానిక వ్యవసాయశాఖ అధికారులు, వి.ఎ.ఎ.లు పాల్గొని సుమారు 200 మంది రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ★



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్












మహిళలు స్వయం ఉపాధి పొందేవిధంగా తోడ్పాటునందించే క్రమంలో భాగంగా సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలం ఎస్సీ కాలనీలో డి.బి.ఆర్.సి. ఏర్పాటుచేసిన టైలరింగ్ శిక్షణలో 2 నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన ఎ.పి.ఎమ్. విజయభారతి, గ్రామ సర్పంచ్ సతీష్, డి.బి.ఆర్.సి. ప్రతినిధి మేడే వెంకటరమణ తదితరులు.


కొటికలపూడి, ప్రకాశం జిల్లా


భట్లూరు, గుంటూరు జిల్లా

# పెరటి తోటల పెంపకంలో దళిత మహిళలు


కొప్పాకగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా



గత రెండు సం॥లుగా మొదటి, రెండవ దశల రూపంలో ప్రపంచ మానవాళిని భయాందోళనలకు గురిచేసింది కరోనా. ఇదే సమయంలో మానవుల జీవన విధానం, ఆహారపు అలవాట్లు, పౌష్టికాహారం మరియు రోగనిరోధక శక్తి వంటి అంశాలపై దృష్టి సారించాలన్న ఆలోచనను రేకెత్తించింది కరోనానే. కోవిడ్ కారణంగా మరణించిన వారిలో ఎక్కువగా కనుగొన్న లోపాలలో మొదటిది సరైన పోషకాహారం లేకపోవడంతో వ్యాధిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం. ఇలాంటి వారిలో సరైన ఆదాయం లేని దళిత గిరిజనులు, రైతు కూలీలే ఎక్కువ.

ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు నిరుపేదలైన దళిత గిరిజన మహిళలు పెరటి తోటల పెంపకం ద్వారా కుటుంబానికి సరిపడా పోషకాహారాన్ని పొందే విధంగా వారిని ప్రోత్సహించేందుకు ముందడుగు వేసింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్. గ్రామ స్థాయిలో పెరటి తోటలపై అవగాహన కల్పించి పోషకాహార ఆవశ్యకతను వివరించింది డి.బి.ఆర్.సి. అవగాహన కల్పించడంతోపాటు గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 20 గ్రామాలలో 1000 కుటుంబాలకు 11 రకాల ఆకూకూరలు, కూరగాయల విత్తనాలతో పాటు టమోటా, వంగ, మిరప మొక్కలను అందించి పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించింది.

## సేంద్రీయ పద్ధతిలో జీవామృతం, పంచామృతం తయారీపై అవగాహన

రసాయన ఎరువులు వాడకుండా సేంద్రీయ పద్ధతుల్లో తయారుచేసిన సహజ ఎరువులు పంటకు అధిక దిగుబడితో పాటు, చక్కని ఆరోగ్యానికి సోపానమౌతుంది. ఇదే విషయాన్ని పెరటి తోటల పెంపకాన్ని ప్రారంభించిన కుటుంబాలకు తెలియజేయాలనుకుంది డి.బి.ఆర్.సి. వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కల్పించాల్సిందిగా కోరడం జరిగింది.


దారంవారిపాలెం, ప్రకాశం జిల్లా

పెరటి తోటల అభివృద్ధికి జీవామృతం, పంచామృతం



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్


చోదిమెళ్ళ, ప॥గో॥ జిల్లా


నందిగామ, గుంటూరు జిల్లా


బొల్లవరం, గుంటూరు జిల్లా

తయారీపై డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరిగింది. అవగాహనా కార్యక్రమాలలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు పంటకు పురుగు నివారణ, పంటను రక్షించేందుకు సహజ ఎరువులైన నాన్‌బీట్ విత్తనాలు, ఆముదాలు, బంతిపూలు వేయడం, వేపాకు, వేపపిండె చల్లడం, తంగేడు చెక్క, పశువుల ఎరువుల వినియోగం, నల్ల దోమల నివారణ గూర్చి వివరించి చెప్పడం జరిగింది. అంతేకాక కార్యక్రమాలలో జీవామృతం తయారుచేసి పెరటి తోటలలో వినియోగించేందుకు పాల్గొన్నవారికి అందించడం జరిగింది.

**గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలో పెరటి తోటలను ప్రారంభించిన గ్రామాలలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు (వి.ఎ.ఎ., ఎమ్.సి.ఆర్.పి. తదితరులు) పాల్గొని అవగాహన కల్పించారు.** *



సేంద్రీయ పద్ధతిలో పెంచిన పెరటి తోటలు
దారంవారిపాలెం, ప్రకాశం జిల్లా

# పర్యావరణ పరిరక్షణకై తొలి అడుగు


అంకన్నగూడెం, ప॥గో॥ జిల్లా


బొల్లవరం, గుంటూరు జిల్లా

ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జీవన విధానం, ఆహారపు అలవాట్లతోపాటుగా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో ముఖ్యం. ఇందుకోసం మొక్కల పెంపకం ఒక చక్కని మార్గం. డి.బి.ఆర్.సి. పనిచేస్తున్న గుంటూరు, ప్రకాశం,



పెదపాడు, ప॥గో॥ జిల్లా



కొటికలపూడి, ప్రకాశం జిల్లా

పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్ని గ్రామాలలో కమ్యూనిటీ నివాస ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఉన్నట్లు గమనించిన డి.బి.ఆర్.సి. ఆ ప్రాంతాలలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఉన్నట్లు గుర్తించింది.

వెంటనే ఆయా జిల్లాల్లోని డివిజనల్ అటవీ శాఖాధికారులకు పరిస్థితిని వివరిస్తూ అటవీశాఖ ద్వారా నీడ, ఫలవృద్ధినిచ్చే మొక్కల్ని అందించి పర్యావరణ పరిరక్షణకై డి.బి.ఆర్.సి. తలపెట్టిన కార్యక్రమానికి సహకరించాల్సిందిగా కోరడం జరిగింది. స్పందించిన ఆయా జిల్లాల అధికారులు గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలో కలిపి జామ, నేరేడు, దిరిశ, టెకెమా, తురాయి, బహునియం, దానిమ్మ, గానుగ రకాలను 4000 మొక్కలను మంజూరు చేయడం జరిగింది. అటవిశాఖ అధికారులు మంజూరు చేసిన నీడ, ఫలవృద్ధినిచ్చే ఈ మొక్కలను 1300 కుటుంబాలకు పంపిణీచేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిందిగా కోరడం జరిగింది. ★




మంగళగిరి

తాడేపల్లి

# నో మాస్క్ - నో డ్రైవ్

ప్రపంచ దేశాలన్నింటినీ భయాందోళనలకు గురిచేసి ఎంతో మందిని బలితీసుకుంది కోవిడ్-19 మహమ్మారి. అయినప్పటికీ వైరస్ ఉధృతి కాస్త తగ్గగానే కోవిడ్-19 నియంత్రణ చర్యలను సరిగ్గా పాటించకుండా తిరుగుతున్నవారు ఎక్కువ అవుతున్నారు. అవగాహన కలిగినవారు, బాగా చదువుకున్న ఉద్యోగులు, విద్యార్థులు సైతం మాస్కులు లేకుండా బయటకు వచ్చేయడం, జన సమూహాలలో తిరగడం వంటివి చేయడం ఎంతో బాధాకరం. ఇలాంటి పరిస్థితులను గమనించి కోవిడ్-19 నియంత్రణపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లిలోని స్థానిక పోలీసులు, సచివాలయ అధికారులు మరియు స్థానిక స్వచ్ఛంద సంస్థలు కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్లమీద, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో మాస్కులు లేకుండా నిర్లక్ష్యంగా ప్రయాణం చేస్తున్న వారిని గుర్తించి కరోనా తీవ్రతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాస్కులు లేకుండా రోడ్లమీద ప్రయాణం చేస్తున్న వారికి మాస్కులు అందజేసి కరోనా నివారణ చర్యలను పాటించాల్సిందిగా కోరడం జరిగింది. ★

## సుస్థిర వ్యవసాయంపై

# గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**గ్రామ స్థాయిలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు మరియు రోజురోజుకి వ్యవసాయ రంగంపై యువతకు పెరుగుతున్న అనాసక్తిని తొలగించేందుకు గుంటూరు జిల్లా 'లాం' లోని కృషి విజ్ఞాన కేంద్రం వారు సెప్టెంబర్ 23 నుంచి 28, 2021 వరకు గ్రామీణ యువతకు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం చేపట్టారు.**

వ్యవసాయ రంగంలో సరైన ఆదాయం సంపాదించలేమన్న భావనతో ఉద్యోగాల వేటలో సమయాన్ని వృధా చేసుకుంటున్న యువతీ, యువకులు చక్కని మెళకువల్ని పాటించడం ద్వారా అధిక పంట దిగుబడి, చక్కని ఆదాయం పొందవచ్చని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సేంద్రీయ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను గుర్తించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా లాభాలు సాధించవచ్చని వివరించారు.

ఇతర రాష్ట్రాలలో అలంబిస్తున్న అధునాతన వ్యవసాయ పద్ధతులు, సహజ/సేంద్రీయ ఎరువుల తయారీ, భూసార పరీక్షలు, విత్తనాల ఎంపిక, పంటమార్పిడి, డ్రిప్ ఇరిగేషన్, విత్తనశుద్ధి, తెగుళ్ళ నివారణపై శిక్షణ అందించడం జరిగింది.

వారం రోజుల ఈ శిక్షణా కార్యక్రమంలో 30 మంది యువతీ యువకులు పాల్గొనడం జరిగింది. గుంటూరులో డి.బి.ఆర్.సి. పనిచేస్తున్న అచ్చంపేట, రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాల నుండి 15 మంది యువతీ, యువకులను ఈ శిక్షణకు హాజరయ్యేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు వ్యవసాయ రంగం ప్రాముఖ్యతతోపాటు వ్యవసాయ రంగంపై యువతకు ఉన్న అపోహలను గూర్చి




"నైపుణ్యంతో కూడిన వ్యవసాయ మార్గాల ద్వారా యువత అభివృద్ధిని సాధించవచ్చు.

– డా॥ పి. సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ సైంటిస్ట్, కృషి విజ్ఞాన కేంద్రం




వ్యవసాయ శాస్త్రవేత్తలు చక్కగా వివరించడం జరిగింది. అనంతరం పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా॥ యం. గంగాదేవి, డా॥ పి. సుబ్రహ్మణ్యం, డా॥ రామారావు, ప్రాజక్టు డైరక్టర్, ఆత్మ, గుంటూరు, డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, డి.బి.ఆర్.సి. డాక్యుమెంటేషన్ & రిసెర్చ్ కోఆర్డినేటర్ బి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ★





e-Shram
Shramev Jayate
NATIONAL DATABASE OF UNORGANISED WORKERS

# "ఈ-శ్రమ్" పై అవగాహనా సదస్సులు

**దేశంలో** ప్రభుత్వ గుర్తింపు లేక సంక్షేమానికి దూరంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశ్యంతో **"ఈ-శ్రమ్"** పోర్టల్‌ను ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతకు ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయం అందించదలచినపుడు డైరెక్టు బ్యాంకు ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా కార్మికుల/నామినీల అకౌంటుకు ఆ మొత్తం జమ చేయబడుతుందని కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ క్రమంలో డి.బి.ఆర్.సి. పని చేస్తున్న గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి మరియు ప్రకాశం జిల్లాలలోని భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు, వలస కార్మికులు, వేస్ట్ పిక్కర్లు, రోజువారీ కూలీలకు "ఈ-శ్రమ్" నమోదుపై అవగాహన కల్పించడం జరిగింది.















నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా|| బి.ఆర్. అంబేద్కర్



దారంవారిపాలెం, ప్రకాశం జిల్లా


కాట్లంపూడి, పశ్చిమ గోదావరి జిల్లా

ఈ అవగాహనా కార్యక్రమాలలో "ఈ-శ్రమ్" పోర్టల్ ఉద్దేశ్యం, ఎవరు అర్హులు, నమోదు వలన ఉపయోగాలు, నమోదు విధానం వివరించడం జరిగింది. డి.బి.ఆర్.సి. పనిచేస్తున్న 4 జిల్లాలలో 69 ప్రాంతాలలో 1965 మందికి ఈ కార్యక్రమాల ద్వారా ""ఈ-శ్రమ్" పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానంతరం 142 మంది "ఈ-శ్రమ్" లో నమోదు చేయించడం జరిగింది.

## ఈ శ్రమ్:

### అర్హులు ఎవరు:

భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు, వలస కార్మికులు, ఇంటిపని చేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధులలో తిరిగి అమ్మేవారు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు మరియు మత్స్యకారులు, తోటపని కూలీలు, ఉపాధి హామీ కూలీలు, పాల వ్యాపారస్తులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసేవారు, వేస్టు పిక్కర్లు, ఇతర రోజువారీ కూలీలు మొదలగువారు. ఇ.ఎస్.ఐ. మరియు ఇ.పి.ఎఫ్. లేనివారు కూడా అర్హులే.

### నమోదు విధానం:

- ఈ-శ్రమ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుమును చెల్లించ నక్కరలేదు.
- నమోదు ప్రక్రియ సమీప సి.యస్.సి. సెంటర్స్ మరియు పోస్టాఫీసులలో జరుగును.
- జిల్లా ఉప కార్మిక కమీషనరు వారి కార్యాలయములో లేబర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబడినది. ఇచ్చట కూడా రిజిస్ట్రేషన్ చేయించుకొనవచ్చును. అదేవిధముగా జిల్లాలోని అన్ని కార్మికశాఖ కార్యాలయములలోను నమోదు చేయబడును.
- ఈ పథకములో నమోదు కొరకు ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంటు నెంబరు మరియు సెల్‌ఫోన్ నెంబరు ఇవ్వాలి.

### నమోదు వలన లాభాలు:

- అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత కొరకు ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయం ప్రకటించినచో డైరెక్టు బ్యాంకు ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా కార్మికుల / నామినీల అకౌంటుకు జమ చేయబడుతుంది. *

**హెల్ప్‌డెస్క్/ టోల్‌ఫ్రీ నంబరు: 14434**

http://nduw-webapp.azurewebsites.net/

## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (PM-FME)

### ఉద్దేశ్యం

వ్యక్తిగత పరిశ్రమలు. రైతు ఉత్పత్తిదారుల/సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది.

**ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం:**

• సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు రుణ సదుపాయాలు • పరిశ్రమల సామర్థ్యం అభివృద్ధి మరియు దానికి కావల్సిన సాంకేతిక తోడ్పాటు - ఆహార శుద్ధి రంగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడం • ఉత్పత్తుల మార్కెటింగ్‌లో మరియు బ్రేడింగ్‌లో తోడ్పాటు • సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన.

### ఉపయోగం

• ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలకు **"ఒక జిల్లా-ఒక ఉత్పత్తి"** అనే నినాదంతో కొన్ని ప్రత్యేక పంటలను కేటాయించడం జరిగింది.

**అవి:** శ్రీకాకుళం-జీడి; విజయనగరం-మామిడి; విశాఖ-చెరకు; తూర్పు గోదావరి-కొబ్బరి; పశ్చిమ గోదావరి-ఆక్వా; కృష్ణా-మామిడి; గుంటూరు-సుగంధద్రవ్యాలు(కారం, పసుపు), నెల్లూరు-నిమ్మ; చిత్తూరు-టమోటా; కడప-అరటి; అనంతపురం-వేరుశనగ; కర్నూలు-ఉల్లి;

ఈ పంటల ఆధారంగా ప్రాజక్టు మొదలపెట్టినట్లు అయితే 35% రాయితీ ఇవ్వడం జరుగుతుంది.

### అర్హతలు

**ఎ) వ్యక్తిగత పరిశ్రమలకు అయితే:**

• కనీస విద్యార్హత 8వ తరగతి • కనీస వయోపరిమితి 18 సం॥లు • ప్రస్తుతం వ్యాపారంలో కొనసాగుతున్న అన్ని సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమలు అర్హులు • నూతనంగా ఈ రంగంలో వ్యాపారం ప్రారంభించాలి అనుకునేవారు పైన చెప్పినట్లు ప్రభుత్వం నిర్వచించిన ఉత్పత్తుల్లో మాత్రమే అర్హులు. ప్రాజక్టు వ్యయంలో 10% వాటా వరకు, సంస్థ పెట్టుబడి పెట్టగలిగే ఆర్థిక సామర్థ్యం కలిగి ఉండాలి.

**బి) ఎఫ్.పి.ఒ. అయితే:**

• పరిశ్రమ ప్రస్తుతం సంవత్సరానికి కోటి రూపాయల టర్నోవర్ చేస్తూ ఉండాలి. • ప్రతిపాదించబడ్డ ప్రాజక్టు వ్యయం ప్రస్తుత టర్నోవర్ కంటే ఎక్కువ ఉండరాదు. • మూలధనం కొరకు లబ్ధిదారుల చెంత ప్రాజక్టు వ్యయంలో (మార్జిన్ మనీని కలుపుకొని) 10% వాటాను చెల్లించగలిగే ఆర్థిక సామర్థ్యం కలిగి ఉండాలి.

**సి) స్వయం సహాయక బృందాలు అయితే:**

• విత్తన మూలధనం కోసం తీసుకోబోయే రుణం, కేవలం మూలధనం మరియు ఉపకరణాల కొనుగోలుకు మాత్రమే వినియోగించవలెను.
• ప్రాజక్టు వ్యయంలో 10% మూలధనంలో మరియు మార్జిన్ మనీలో 20% వరకు సమానమైన వాటా స్వయం సహాయక బృందాల సమాఖ్య మూలధనంగా కలిగి ఉండాలి. • నిర్దేశిత ఉత్పత్తి శుద్ధిలో సభ్యులకు/సంఘానికి కనీసం 3 సం॥ల అనుభవం ఉండాలి.

**దరఖాస్తు విధానం:** జిల్లాస్థాయి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్- ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి (APFPS) అధికారిని కలవాలి.
పైన తెలియపరచిన అంశముల వారీగా పథకము నందు మంజూరు చేయుట మరియు గ్రౌండింగ్ చేయట జరుగును.

## డి.ఆర్.డి.ఎ. - వై.ఎస్.ఆర్. క్రాంతిపథం - ఉన్నతి పథకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎస్.సి. మరియు ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులు మరియు ఇతర నిధులతో సెర్ప్ (SERP) నుండి "ఉన్నతి పథకం" ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు జీవనోపాధులు అందించడం జరుగుతోంది.

ఈ పథకములో జీవనోపాధుల కార్యక్రమాలకు అనగా గేదెలు, పొట్టేళ్ళు పెంపకం, కిరాణా షాపు నిర్వహణ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు, చిన్న వ్యాపారులకు రూ. 50,000/- మరియు లైవ్ స్టాక్ క్రింద రూ. 75,000/- వరకు లోన్ రూపములో మంజూరు చేయబడును. కొత్తగా కొనుగోలు చేసే ఆటోలు, ట్రాక్టర్లు మరియు కాంక్రీటు మిక్చర్‌లకు లక్ష రూపాయల వరకు లోన్ ఇవ్వబడును.


నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

## ఉపయోగాలు

- సభ్యురాలికి లోన్ పూర్తిగా వడ్డీ లేని రుణంగా ఇవ్వబడును.
- అప్పుతో పాటుగా సభ్యురాలికి ఉచిత భీమా మరియు లబ్ధిదారుని వాటాతో పశు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

## అర్హతలు

- S.H.G. గ్రూపులలో సభ్యులుగా ఉండాలి. లబ్ధిదారులు కేవలం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందినవారై ఉండాలి.
- S.H.G. సమావేశములు సక్రమముగా జరుపుకుంటూ ఎ, బి గ్రేడ్ గ్రూపులో సభ్యురాలై ఉండాలి.
- పొదుపులు, అప్పులు సక్రమముగా చెల్లిస్తూ ప్రతి నెలా ఎమ్ బుక్ కీపింగ్ ఆన్‌లైన్ నందు నిర్వహించుకొను సంఘమై ఉండాలి.

**అనర్హతలు:**

స్త్రీ నిధి, బ్యాంకు లింకేజి మరియు ఇతర రుణములు పొంది ఉండి, N.P.A. లేదా Over Due ఉన్న గ్రూపులలోని సభ్యురాలికి లోన్ మంజూరు చేయబడదు.

**ఎంపిక విధానము మరియు గ్రౌండింగ్:**

- N.P.A. లేదా Over Due లేని సంఘ సభ్యురాళ్ళకు చెందిన జాబితా సెర్ప్ (SERP) నుండి ఉన్నతి వెబ్‌సైట్ ద్వారా మండలాలకు తెలియపరచబడును.
- ఎవరైతే అర్హత ఉన్న సభ్యురాళ్ళు ఉంటారో వారి వివరాలు గ్రామ సంఘ సమావేశములో చర్చించి వారికి లోన్ మంజూరు కొరకు V.O. S.H.G. సమావేశములో తీర్మానం చేస్తారు.
- గ్రామ సంఘంలో ఎంపిక చేసిన సభ్యురాలికి కుటుంబ జీవనోపాధి ప్రణాళిక (HLP) తయారుచేసి CC గారు తన లాగిన్ నందు లోన్ మంజూరు కొరకు అప్లై చేస్తారు.
- తరువాత వివిధ దశలలో APM, DPM, PD, Director, స్త్రీ నిధి MD గార్లు అప్రూవల్ ఇస్తూ లోన్ మంజూరు చేయడం జరుగును. తరువాత మంజూరైన లోన్ అమౌంట్ నేరుగా గ్రామ సమాఖ్య / S.H.G. అకౌంట్‌లో గానీ విడుదల చేయడం జరుగును.
- విడుదల కాబడిన మొత్తమును గ్రామ సమాఖ్య, SHG లలో తీర్మానం చేసి గ్రామ సమాఖ్య లోని కొనుగోలు కమిటీవారు సభ్యురాలికి జీవనోపాధికి అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతుంది.. ఎటువంటి పరిస్థితలలో నగదు రూపమలో ఇవ్వబడదు.
- సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకున్న తరువాత యూనిట్‌తో సహా ఉన్న సభ్యురాలి ఫొటోతో ఆన్‌లైన్ నందు వినియోగ పత్రమును అప్‌లోడ్ చేయవలెను.

అట్టడుగు ప్రజల అభ్యున్నతికి **దళిత బహుజన రిసోర్స్ సెంటర్**
కొనసాగిస్తున్న నిరంతర కృషిలో అన్నివిధాలుగా అండదండలు అందిస్తూ.. మాకు వెన్నంటి నిలుస్తున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికార యంత్రాంగానికి, సంఘ నాయకులకు
**క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు**
- డి.బి.ఆర్.సి. టీమ్





**ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిపుచ్చుకుని వేస్ట్ పిక్కర్లంతా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని పశ్చిమగోదావరి జిల్లా మిషన్ మేనేజర్ మహాలక్ష్మి సూచించారు. సెప్టెంబర్ 28, 2021న ఏలూరు సి.ఐ.టి.యు భవన్ నందు నిర్వహించిన వేస్ట్ పికర్లకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**



# వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలి

**– మహాలక్ష్మి,** పశ్చిమగోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ మిషన్ మేనేజర్

ఆర్థిక భద్రత సాధించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో ఇతరుల వద్ద చేయిచాచకుండా ఉండేందుకు పొదుపును అలవచ్చుకోవడం చక్కని మార్గమని **గుంటూరు సిటీ మిషన్ మేనేజర్ మల్లిఖార్జునరావు** వివరించారు. సెప్టెంబర్ 27, 2021న గుంటూరు అరండల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భవన్ నందు డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు.



ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రకటించి అమలు చేస్తున్నప్పటికీ వాటిని వినియోగించుకుని లబ్ధి పొందడంలో నేటికీ వేస్ట్ పిక్కర్లు వెనుకబడుతూనే వున్నారు. అవగాహన లేకపోవడం ఇందుకు ఒక కారణం అయితే వీరంతా ప్రభుత్వ గుర్తింపు లేని అసంఘటిత కార్మికులు అవడం మరోకారణం. వీరి సమస్యకు పరిష్కారం చూపేందుకు వేస్ట్ పిక్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు జిల్లా స్థాయి అవగాహన సదస్సుల ద్వారా చక్కని వేదికను ఏర్పాటు చేసింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్. ఈ అవగాహనా కార్యక్రమంలో వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలైన అమ్మఒడి, వై.ఎస్.ఆర్. చేయూత, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, పెండ్లి కానుక, వై.ఎస్.ఆర్. భీమా, పెన్షన్లు మొదలైన పథకాలను గూర్చి ప్రభుత్వ అధికారులు పాల్గొని వివరించడం జరిగింది. అంతేకాక ఎస్.హెచ్.జి. గ్రూపుల గూర్చి వివరించి స్వయం సహాయక గ్రూపులలో చేరడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేయడం జరిగింది. స్వయం సహాయక గ్రూపులలో చేరి పొదుపు చేసుకోవడం ద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధులకై రుణాలను తక్కువ వడ్డీకే పొందవచ్చుని తద్వారా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందవచ్చుని వివరించడం జరిగింది.

**గుంటూరు సిటి కోఆర్డినేటర్ వి. రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెప్మా గుంటూరు సిటి మేనేజర్ మల్లిఖార్జునరావు, ఈ-శ్రమ్ ఏరియా కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, డి.బి.ఆర్.సి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏలూరు సిటీ కో-ఆర్డినేటర్ బి. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడిన ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ మిషన్ మేనేజర్ మహాలక్ష్మి, సచివాలయం వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.**

ఈ కార్యక్రమాలలో రెండు జిల్లాల్లో 80 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పొందడం జరిగింది. ★

**ఆగస్టు 17, 2021న జన శిక్షణ సంస్థాన్ వారి సహకారంతో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం దారంవారిపాలెం గ్రామం నందు ఎస్సీ, ఎస్టీ మహిళలకు టైలరింగ్ పై మూడు నెలల శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగినది.**






ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ప్రింట్ మీడియాలో డి.బి.ఆర్.సి. కార్యక్రమాలు






హైదరాబాద్ తార్నాక లోని హెచ్.ఎ.ఎస్.ఎస్. ట్రైనింగ్ సెంటర్‌లో డి.బి.ఆర్.సి. ప్రచురించిన యదార్ధ గాథల సంకలనం "వేకువగీతం" పుస్తకం ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సలహాదారు ఆకునూరి మురళి, ఐ.ఎ.ఎస్. (వి.ఆర్.ఎస్)



డి.బి.ఆర్.సి. కార్యాలయంలో "దళిత సాధికారత" న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



ఆగస్టు 17, 2021న ఢిల్లీలో స్వచ్ఛభారత్ మిషన్ డైరక్టర్ బినయ్‌కుమార్‌ఝూను తన కార్యాలయంలో కలిసి భారతదేశంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ అసంఘటిత కార్మికులుగా జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సవాళ్ళను గూర్చిన నివేదిక "A MIRAGE" ను అందజేసి దేశంలోని వేస్ట్ పిక్కర్లకు గౌరవం, గుర్తింపు, జీవన భద్రత లభించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా వినతిపత్రం అందజేస్తున్న "అలయెన్స్ ఆఫ్ ఇండియన్ వేస్ట్‌పిక్కర్స్" నెట్‌వర్క్ సభ్యులు నళిని శేఖర్ (హసిరుదళ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్), చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ (నేషనల్ కన్వీనర్, ఎ.ఐ.డబ్ల్యు.), కబీర్ అరోరా (నేషనల్ కోఆర్డినేటర్, ఎ.ఐ.డబ్ల్యు.), జితేంద్ర మెహ్తో (ఆర్గనైజర్, జనవికాస్ సొసైటి, మధ్యప్రదేశ్), అలోఖ్ గోఘటే (స్వచ్ఛభారత్ వ్యవస్థాపకులు) తదితరులు.

DBRC Dalit Bahujan Resource Centre
**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**
డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు-522 002.
ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్ : apdbrc@gmail.com